# పత్రికా ప్రకటన

తేది: 07.02.2017

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని భాషాభవన్ సెమినార్ హాలులో వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం **నగదు రహిత లావాదేవీలపై** విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కుప్పం కడా ప్రత్యేకాధికారి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధునిక కాలంలో నగదు రహిత లావాదేవీలు ఒక భాగంగా మారాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు నగదు రహిత లావాదేవీలకు మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ దిశగా అడుగులు ముందుకేస్తోందని చెప్పారు. నగదు రహిత లావాదేవీలు బ్యాంకులతో అనుసంధానమై ఎలా జరుపుకోవాలో తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు నగదు రహిత లావాదేవీలపై ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.వి.గోపాల్, వి.కలైయరసి, డా.ఎం.సి.కేశవమూర్తి, డా.ఇ.దిలీప్‌లు, విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

**బుధవారం నుండి నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సులు**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నుండి గుడుపల్లె మండల పరిధిలోని గ్రామాల్లో నగదు రహిత లావాదేవీలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం అగరం, గుండ్లసాగరం, గురువారం సి.బండపల్లె, 64-పెద్దూరు గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో సదస్సులను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.వి.గోపాల్, వి.కలైయరసి, డా.ఎం.సి.కేశవమూర్తి, డా.ఇ.దిలీప్‌లు పాల్గొని అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

**డా.యం.హరికృష్ణ**
పిఆర్ఓ
ద్రావిడ విశ్వవిద్యాలయం






# నగదు రహిత లావాదేవీలపై అవగాహన అవసరం

**గుడుపల్లె :** నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని కడా ఎస్వో శ్యాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం భాషాభవనం సమావేశ మందిరంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నగదు రహిత లావాదేవీలపై అధ్యాపకులకు, విద్యార్థులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కడా ఎస్వో మాట్లాడుతూ ఆధునిక కాలంలో నగదు రహిత లావాదేవీలు ఒక భాగంగా మారాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు నగదు రహిత లావాదేవీలకు మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. నగదు రహిత లావాదేవీలు బ్యాంకులతో అనుసంధానమై ఎలా జరుపుకోవాలో తెలియజేశారు. పెద్దనోట్లు రూ. 500, రూ. 1000 రద్దు తర్వాత ప్రజలు నగదు కోసం అనేక ఇబ్బందులు పడ్డారని, భవిష్యత్తులో నోట్లు రద్దైనా నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఉంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. విద్యార్థులు నగదు రహిత లావాదేవీలపై ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏకే వేణుగోపాల్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు గోపాల్, కలైఅరసో, కేశవమూర్తి, దిలీప్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న కడా ఎస్వో, సమావేశానికి హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Wed, 08 February 2017
epaper.andhrajyothy.com//c/16695391

# నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలి

**గుడుపల్లె:** నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలని కడా ప్రత్యేక అధికారి శ్యాంప్రసాధ్ సూచించారు. మంగళవారం ద్రవిడ వర్సిటీని భాషా భవనంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వర్సిటీ అధ్యాపకులకు, విద్యార్థులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన నిర్వహించారు. ఆధునిక కాలానికి అనుగుణంగా నగదు లావాదేవీలకు మారాలన్నారు. నగదు రహిత లావాదేవీలతో సమాజం అవినీతికి చోటు లేకుండా చేస్తుందన్నారు. బ్యాంకులలో నగదు లావాదేవీలను చేయడంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాలలో కూడా నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




ద్రవిడ వర్సిటీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కడా ఎస్వో

## రహిత లావాదేవీలపై సదస్సులు

గ్రామాలలో బుధవారం నుంచి నగదు రహిత లావాదేవీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం అగరం, గుండ్ల సాగరం, గురువారం సి. బండపల్లె, 64 పెద్దూరు గ్రామ పంచాయతీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

సాక్షి Wed, 08 February 2017
epaper.sakshi.com//c/16697944